


## జతచేయండి




కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి

# ముఫ్త్

హిందీ కథ

... ✍ పత్తిపాక మోహన్


**నసీరుద్దిన్** కొత్త ఇల్లు గట్టుడు షురూ జేశిండు. ఇల్లు గట్టుడంటె ఎన్ని తక్లీబ్‌లు ఉంటయో ఎరుకే గదా! సుతారాయినె జల్దిన కొన్ని సలాకలు, మొలలు తెమ్మని జెప్పిండు. నసీరుద్దిన్ జల్దిజల్ది నడుసుకుంట బజారుకు వోయి దుకాండ్లన్ని తిరిగి.. సామాన్లన్ని కొని ముల్లె గట్టిండు. అవి ఇంటికి తీస్కపోనీకి రిక్ష కోసం చూడవట్టిండు. అంతట్లకే ఒక రిక్షాయినె కనవడ్డడు. ''ఇగో మియా.. నయీంనగర్‌కు వోవాలె! ఎంతియ్యిమంటవు?'' అంట అడిగిండు నసీరుద్దిన్. మనిషిని, సామాన్‌ను సూశి.. ''జనాబ్.. రూపాయి!'' అంట జెప్పిండు రిక్షాయినె. ''మరి గీ సామానుకు ఎంతియ్యాలె?'' అంట మల్లడిగిండు నసీరుద్దిన్. ''అయ్యో జనాబ్! అవి ముఫ్తుల దీస్కపోత. మీకు పైసలిత్తె సాలు'' అంట అన్నడు రిక్షాయినె. ''సరే!'' అంట సామాన్లు రిక్షమీద ఏస్కోని.. రిక్షెంబడి నడుసుకుంట ఇంటికి జేరిండు నసీరుద్దిన్. ఇంటి దగ్గర సామాను దించినంక.. రిక్షాయినెకు ''షుక్రియా!'' అంట సలాంజేశిండు. ''జనాబ్! పైసలు'' అంట రిక్షాయినె అడుగుతే.. ''అగో! సామాన్ ముఫ్త్ అంటివి గదా! నేను నడుసుకుంటనే అస్తి!'' అంట సరసర ఇంట్లకు వోయిండు.



## చెప్పుకోండి

- రాజుగారి తోటలో రోజాపూలు. చూసేవారే గానీ లెక్కవేసేవారు లేరు?
  **- ఆకాశంలో నక్షత్రాలు**
- మంచం కింద మామా! ఊరికి పోదాం రావా!!?
  **- చెప్పులు**
- చిక్కటి కారడవిలో చక్కటి దారి?
  **- పాపిట**

## పెద్దల మాట



విజయం
వరించిందని
విర్రవీగకు.
ఓటమి
ఎదురైందని నిరాశ
చెందకు. విజయమే
అంతం కాదు.
ఓటమి తుదిమెట్టు కాదు.
**- స్వామి వివేకానంద.**

## టంగ్ ట్విస్టర్

But the
thought I thought
wasn't the
thought I thought
I thought.

## మీకు తెలుసా?



**ఎంత అందంగా** ముస్తాబైనా.. బట్టలు ముడతలు పట్టి ఉంటే ఎబ్బెట్టుగా కనిపిస్తారు. అందుకే, చాలా మంది బట్టలను శుభ్రంగా ఇస్త్రీ చేసి, పద్ధతిగా మడత పెట్టుకుంటారు. ఈ అలవాటు ఇప్పటిది కాదు. చైనాలో ఒకటో శతాబ్దం నుంచే ఇలా బట్టలను ఇస్త్రీ చేసుకోవడం, నలగకుండా మడత పెట్టుకోవడం అలవాటు.

## పద్యం - భావం

**పట్టు పట్టరాదు పట్టి విడవరాదు**
**పట్టెనేని బిగియ బట్టవలయు**
**బట్టి విడుటకన్న( బరగ(జచ్చుట మేలు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** ఏదైనా ఓ పని తప్పకుండా చేయాల్సిందేనని పట్టుదలగా ఉండకూడదు. ఒకవేళ పట్టు పడితే.. ఆ పని పూర్తయ్యేదాకా విడిచిపెట్టకూడదు. అలా.. పట్టుదలగా ఉండి, విడిచిపెట్టే కన్నా.. చని పోవడం మేలు అన్నది కవి అభిప్రాయం.